జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం | 23 | జూన్ | 2025 | పేజీలు: 07

## శిల్పారామములో లక్ష్మిశంకర్ శిష్య బృందంతో కూచిపూడి నృత్య ప్రదర్శన

2





### గత కాంగ్రెస్ హయాంలో దేశంలో ఎక్కడ చూసిన

# అవినీతే ఉండేది

శత్రు దేశాల ఒంట్లో వణుకు పుట్టించిన ప్రధాని మోదీ

త్రిపుల్ తలాక్‌ను రద్దుచేసిన బీజేపీ ప్రభుత్వం

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బతీస్తున్నారు: ఈటల

మోదీ 11 ఏళ్ల పాలన దేశానికి స్వర్ణయుగం: ఏలేటి మహేశ్వర్ రెడ్డి ..

ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, ఎంపీ ఈటల రాజేందర్, బానుక నర్మద

ప్రజలకు అభివాదం చేసిన కేంద్రమంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు



సికింద్రాబాద్/కంటోన్మెంట్, జూన్22 (ప్రజా జ్యోతి): దేశంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎక్కడ చూసిన అవినీతి .రాజ్యమేలిందని అందుకే దేశంలో అవినీతి ప్రభుత్వం ఉండవద్దని 2014లో బీజేపీ ని అద్భుత మెజార్టీతో గెలిపించారు అని కాంగ్రెస్ ప్రభుత్వంలో పాకిస్థాన్ ఆడిందే ఆట.. 2 పాడిందే పాటగా ఉండేది. అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు . నరేంద్ర మోదీ ..మిగతా 2లో

## ఈనెల 25న శ్రీదేవి థియేటర్ నుండి అమీన్పూర్ వరకు రోడ్డు

# శంకుస్థాపన

### సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి,జూన్ 22 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రూ.45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే రోడ్డు ను 25.06.2025 బుధవారం ఉదయం 10.00 గంటలకు ఐటి,పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ



వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉన్నందున ఏర్పాట్ల ను సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే రోడ్డు ను 25.06.2025 బుధవారం నాడు ఉదయం 10.00 %ూవీ% గంటలకు ఐటీ ,పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుంది అని,ఏర్పాట్లను పరిశీలించడం జరిగినది అని, రోడ్డు విస్తరణ పనులు పై చేపట్టాల్సిన చర్యల పై చర్చించడం జరిగినది అని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కితీసుకువస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు,చుట్టుపక్కల కాలనీ వాసులకు ,ప్రజలకు సాంత్వన చేకూరేల పనులు చేపడుతామని,ఎన్నో ఏండ్ల సమస్య త్వరలోనే తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా శ్రీదేవి థియేటర్ నుండి ..మిగతా 2లో

## ఈనెల 25న శ్రీదేవి థియేటర్ నుండి అమీన్పూర్ వరకు రోడ్డు శంకుస్థాపన



**మొదటి పేజీ తరువాయి...**

అమీన్ పూర్ వరకు రోడ్డు త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని,రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని,రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి,సమయం,వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.,రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు,అదేవిదంగా మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గతంలో కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేయడం అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి ,మాకు గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నాను అని ,అదేవిధంగా బ్రహ్మాండంగా ఫ్లై ఓవర్లు ,అండర్ బ్రిడ్జిలు,కొత్త రోడ్లు వేయడం జరిగినది . ప్రత్యామ్నాయ రోడ్లు అడగడం జరిగినది అని వీటిని ప్రత్యేకంగా తీసుకోని నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల ట్రాఫిక్ సమస్యల ఇబ్బందులను గట్టెకించే విధంగా కృషి చేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘుపతి రెడ్డి,నాగిరెడ్డి,మహిపాల్,ప్రసాద్,సందీప్ రెడ్డి , కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామములో లక్ష్మిశంకర్ శిష్య బృందంతో కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో శిల్పారామములో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నృత్య దీక్షలయా గురువర్యులు లక్ష్మి శంకర్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.జగదానందకారకా, జతిస్వరం, గీత రసికే, మండూక శబ్దం, అప్సరసలు, నమశ్శివాయతే, వందే మీనాక్షి, రామాయణ శబ్దం, పరమ పురుషుడు, మంగళం అంశాలను ఆధ్య, ఆశ్రిత, అమృత, అవంతిక, అవిజ్ఞా, గాయత్రీ, వెంకట్, జీవిత, కార్తీక, నందిని, పూర్వీక, రితిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## గత కాంగ్రెస్ హయాంలో దేశంలో ఎక్కడ చూసిన

# అవినీతే ఉండేది

**మొదటి పేజీ తరువాయి...**



నాయకత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్ లో ఆదివారం మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో వికసిత్ సంకల్ప సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు, జాతీయ నాయకులు అభయ్ పాటిల్,ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్వాయి హరీష్ అంజిరెడ్డి రామచందర్ రావు, మాజీ ఎంపీ లు డి వి పాటిల్ విజయ రామారావు చింతల రామచంద్ర రెడ్డి రాములు,మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ లు ముఖ్య అతిధులుగా పాల్గున్నారు

ఈ సందర్భంగా బిజెపి పార్టీ ఏర్పడిన ఉద్దేశం,అదేవిధంగా భారత ప్రధాని మోడీ దేశ ప్రజలకు గడిచిన 11సంవత్సరాలుగా అందించిన సేవ సుపరిపాలన,తీవ్రవాద అణిచివేత,దేశ భద్రత,సమర్ధత తదితర అంశాలపై,అదేవిధంగా రాష్ట్రంలో మల్కాజ్ గిరి ఎంపి చేసిన సేవలు బిజెపి పటిష్టత కోసం ప్రజల అభివృద్ధికి చేసిన వివిధ పోరాటాలు పనుల అంశాలపై సమగ్రమైన వీడియో ప్రదర్శన ఆసక్తిగా తిలకించారు ఈ సందర్భంగా వేదపండితులు ఈటెల రాజేందర్ ను వేదమంత్రాలతో ఆశీర్వదించారు ,

అనంతరం కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, మాట్లాడుతూ .. దేశంలోని పలు ప్రాంతాలను ఉగ్రవాదులు నాశనం చేశారు. హైదరాబాద్ లోనూ పాక్ ఉగ్రవాదులు రక్తపాతం సృష్టించారు. ఉగ్రవాద కార్యకలాపాలు జరిగినా.. ఏం చేయలేని నిస్సహాయ పరిస్థితుల్లో ఆనాడు కాంగ్రెస్ ఉండేది.అన్నారు ప్రస్తుతం ప్రధాని మోదీ నేతృత్వంలో పాక్ దాడులకు గట్టిగా బదులిచ్చాం. ప్రపంచ దేశాలు నివ్వెరపోయేలా గట్టి జవాబు ఇచ్చాం అని వెల్లడించారు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం11లక్షల కోట్ల నిధులు అందజేసిందని,అదేవిధంగా ఎయిమ్స్,సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం సంస్థల ఏర్పాటు,మెట్రో ఎంఎంటిఎస్ రైల్వేస్,జాతీయ రహదారులఏర్పాటుకు కృషి చేసిందని కిషన్ రెడ్డి అన్నారు .

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ .. .. ఎందరో పౌరుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్రెడ్డి దెబ్బతీస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. సికింద్రాబాద్లో నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప సభలో ఈటల మాట్లాడుతూ.. ప్రధాని మోదీ. పాలనను కొనియాడారు..

తాను ఆరోగ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో దీనపరిస్థితి నెలకొని ఉంది. కరోనా వల్ల ప్రపంచమంతా విలవిల్లాడిపోయింది. అమెరికా, చైనాల్లో వచ్చిన పరిస్థితులు భారత్లోనూ వస్తాయని భయపెట్టారు.

ఎంత మంది భయపెట్టినా ప్రధాని మోదీ భయపడలేదు. దేశంలోనే కొవిడ్ వ్యాక్సిన్ల తయారీని ప్రధాని



ప్రోత్సహించారు. అని అన్నారు దేశ ప్రజలకే కాదు.. విదేశాలకు కూడా వ్యాక్సిన్లు ఇచ్చి భారత్ ఆదుకుంది.అన్నారు మన దేశంలో మేధోశక్తి విదేశాలకు వలస పోవద్దని భావించి ప్రధాని మోదీ మేకిన్ ఇండియా అమలు చేశారు. ఎన్నో కోట్ల నిధులు ఇచ్చి స్టార్టప్ కంపెనీలను కేంద్రం ప్రోత్సహించింది" అని ఈటల చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు15వేల920 కోట్లతో పూర్తి సహకారం అందించిందని,ఆయుష్మాన్ భారత్ లో 5లక్షల రూపాయల ఉచిత వైద్యం,అతి ముఖ్యమైన ట్రిపుల్ తలాక్ రద్దుచేసి ముస్లిం మహిళలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడం, బీజేపీ పార్టీ నరేంద్ర మోడీ చేసి చుపించారాని అన్నారు విద్యుత్ ఉత్పత్తి పంపిణీ రంగాలలో గణనీయమైన వృద్ధి,జాతీయ రహదారుల అభివృద్ధి,బుల్లెట్ రైళ్లు,వందే భారత్ రైళ్ల ఏర్పాటుతో దేశం అభివృద్ధి పురోగతిని సాధించిందని,మౌలిక రంగాలలో పురోగతి ద్వారా భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆయుర్వేదించడానికి ఆవిర్భవించడానికి ప్రధాని చేసిన కృషి ఎంతో సంకల్పమైన సందర్భం అని అన్నారు.

మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో జాతీయ రహదారుల అభివృద్ధికై 50 కోట్లతో హయత్ నగర్ ఫ్లైఓవర్,65 కోట్లతో పెద్ద అంబర్ పేట ఫ్లైఓవర్,68 కోట్లతో ఘట్కేసర్ అంకుషాపూర్ జాతీయ రహదారి 163లో 6 లైన్ల ఫ్లైఓవర్ వర్టికల్ అండర్ పాస్ అభివృద్ధి,1500 కోట్లతో బోయినపల్లి సుచిత్ర కొంపల్లి మేడ్చల్ 44వ జాతీయ రహదారిలో 17 కిలోమీటర్ల ఫ్లైఓవర్ వంతెన రోడ్డు,జూబ్లీ బస్ స్టేషన్ తూంకుంట జూబ్లీ బస్ స్టేషన్ బోయినపల్లి కొంపల్లి మేడ్చల్ ఫ్లైఓవర్ నిర్మాణానికై భూములు ఇవ్వడానికి రక్షణ శాఖ నుండి అంగీకారం, బిజెపి కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే సాధ్యమైందని పనులు త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ,అంతేకాకుండా హైడ్రా పేరుతో నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు మేడ్చల్,ఉప్పల్,అల్వాల్,హస్మత్ పేట,కూకట్ పల్లి,సూరారం,బాచుపల్లి ప్రాంతాల్లో పేద ప్రజల ఎన్నో ఏ పైసలు ఉంచుకొని ఇండ్లు నిర్మించుకుంటే ఆ కట్టడాలను అక్రమ కట్టడాలు అంటు రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ అభివృద్ధి కోసం వారి కట్టడాలను కూల్చివేతలకు పాల్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకంగా పోరాడుతు ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు.ప్రపంచ పటంలో భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు మహోన్నతమైన సంకల్పంతో ముందుకు సాగుతున్న భారత ప్రధాని మోడీకి దేశ ప్రజల అందరి సహకారం అవసరమని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా కార్పొరేటర్ కొంతం దీపిక,నాయకులు బానుక మల్లికార్జున్,బిఎన్ శ్రీనివాస్,భరత్ గౌడ్ శిల్పారెడ్డి, ఏనుగు తిరుపతి, తోపాటు పార్టీ నాయకులూ , కార్యకర్తలు , బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





# 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలను వాడవాడల నిర్వహించండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**శంషాబాద్ మండల సిపిఐ కార్యదర్శి నర్రగిరి, సహా కార్యదర్శిగా అన్నెపు ప్రభు ఎన్నిక**





**రాజేంద్రనగర్, జూన్ 22 (ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శంషాబాద్ మండలంలో అన్ని గ్రామాలలో నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని మహిళా మండలి భవన్ లో ఈ మహాసభ అన్యపు ప్రభు అధ్యక్షతన జరిగింది. జరిగిన సిపిఐ శంషాబాద్ మండలం నాలుగోవ మహాసభకు ముఖ్యఅతిథిగాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.అనంతరం సిపిఐ శంషాబాద్ మండలం నూతన కమిటీ ఎన్నిక

సిపిఐ శంషాబాద్ మండల నూతన కమిటీ 15 మందితో ఏర్పడింది.మండల కార్యదర్శిగా నర్రగిరి, సహాయ కార్యదర్శిగా అన్యపు ప్రభు ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక అయిందని తెలిపారు.

ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాలు ఈ దేశంలో ప్రజల తరఫున పోరాడుతున్న ఏకైక పార్టీ అని ఆయన అన్నారు. ఎన్నో త్యాగాలు ఎన్నో బలిదానాలు ఈ దేశం కోసం తెలుగు నేల కోసం అర్పించిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీని ఆయన కొనియాడారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ విప్లవ పోరాటాలు నిర్వహిస్తున్నదని రాబోయే కాలంలో ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహిస్తామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, జిలక రాజు, నరేష్ నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు



**చేవెళ్ల జూన్ 22(ప్రజా జ్యోతి):**చేవెళ్ల కేజీబీవీ లో మహిళ అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి ప్రకటనలో తెలిపారు. అతిథి అధ్యాపకులుగా బోధించడానికి బోటనీ, కెమిస్ట్రీ లకు సంబంధిత పీజీ బీఈడీ సబ్జెక్టులో అర్హత కలిగిన వారు ఎంఎల్టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) బోధించడానికి ఎండి పాథాలజీ, మైక్రో బయాలజీ బయో కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ ఎంఎల్టి బి ఫార్మసీ, ఎమ్మెస్సీ జెనెటిక్స్ ఎంబిబిఎస్, ఎంహెచ్ఎంఎస్, పిజిడి క్లినికల్ బయో కెమిస్ట్రీ, ప్రైవేటులో ఏదైనా అర్హత కలిగిన అనుభవం కలిగిన అభ్యర్థులు కేజీబీవీ చేవెళ్లలో దరఖాస్తులు చేసుకోవాలని వారు తెలిపారు. అలాగే డే వాచ్మెన్ మహిళలు పోస్టు కొరకు పదోతరగతి ఉత్తీర్ణత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9100439368 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# ప్రజలు అధ్యాత్మికతను అలవర్చుకోవాలి

**శివ పంచాయతన హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జంపన ప్రతాప్ ..**



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్.జూన్.22 (ప్రజా జ్యోతి ):** కంటోన్మెంట్ బోర్డు ఆరవ వార్డు లోని సీతారామ్ పురం లో గల శివ పంచాయతన హనుమాన్ ఆలయంలో ద్వా దశ శివలింగాల ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో జరిగిన ప్రత్యేకపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కొలువైన్నా ద్వా దశ లింగాలు బోయినపల్లి ప్రాంత ప్రజలకు అందుబాటులో ప్రతిష్టంచడం

అభినందనీయమని అన్నారు.

ఆలయ ల నిర్మాణాలలో హిందువులు ఏకమై అభివృద్ధిలో పాలుపంచు కోవాలని , ఆలయ నిర్మాణ కు దాతలు సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పిప్పరమెట్ల శంకరయ్య గౌడ్. ఈశ్వర్. స్వరూప. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ ఆవిర్భావం

**జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా మామిడాల నర్సింహులు**



**హైదరాబాద్, జూన్ 22 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో 5 సంఘాలు(తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం, తెలంగాణ గ్రామపంచాయతీ కారోబర్ల సిబ్బంది యూనియన్, కారోబర్స్ అండ్ బిల్ కలెక్టర్ యూనియన్, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యునేటెడ్ అసోసియేషన్, బీఆర్టీయూ) అధ్యక్షతన జేఏసీ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. జేఏసీ ఛైర్మన్ గా మామిడాల నర్సింహులు, వైస్ ఛైర్మన్గా బింగి గణేష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.కే.నాయుడు, కార్యదర్శిగా ఓరుగంటి రఘు, చాతల్ల సదానందం. గూని గంగారాం, కోశాధికారిగా సాదుల శ్రీకాంత్, పిల్లి రవి, ప్రచార కార్యదర్శిగా ఎండి. యాకూబ్ పాషా, సీహెచ్.మల్లాచారి, పి.బాలరాజు, మీడియా ఇంచార్జి తేలుకంటి మురళి, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్.యజ్ఞనారాయణ, సాదుల శ్రీకాంత్, రత్నాపురం పద్మారావు, మామిడాల నర్సింహులు, ఎం.శ్రీధర్, సి.బాలరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు ఆమోదించారు. పాత పద్దతినే కొనసాగించి జీవో.51 నుంచి కారోబార్లకు, బిలకలెక్టర్లకు మినహాయింపు ఇవ్వాలన్నారు. కారోబర్లందరికీ ఉద్యోగ భద్రత, కనీస వేతనం కల్పించాలన్నారు. సీనియార్టీ ప్రకారంగా కారోబర్లందరిని రెగ్యులర్ చేయాలన్నారు. గ్రీన్ చాలెస్ ద్వారా అన్ని కేటగిరీల ఉద్యోగులకు సఫాయి. కారోబార్, బిల్ కలెక్టర్, ఎలక్ట్రిషన్, పంపు ఆపరేటర్, ట్రాక్టర్ డ్రైవర్, కామాటి లకు ప్రతినెల జీతాలు చెల్లించాన్నారు.

# సమస్యల వలయంలో "ఎస్సీ బాలుర వసతి గృహం

**నూతన భవనాన్ని మంజూరు చేయాలి**

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు, ఎండి. సమీర్, మాల చందు**




**చేవెళ్ల జూన్ 22(ప్రజా జ్యోతి):** ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న హాస్టళ్ల నిర్వహణకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. పేద విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. దానికి నిదర్శనం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహం సమస్యల సుడిలో కొట్టుమిట్టా డుతుంది.ఈ వసతి గృహంలో ఉండే విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారిందని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఎఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సమీర్, చందు మాట్లాడుతూ.. ఈ వసతి గృహంలో విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. కనీస సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే వసతి గృహంలో బోరు పనిచేయడం లేదని, నీటి సమస్య కూడా ఉందని తెలిపారు. ఈ సమస్యలను విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కావున జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ఈ వసతి గృహా భవనాన్ని సందర్శించి నూతన భవనం మంజూరు చేయాలని లేదా మరమ్మత్తులు చేయాలని కోరారు. అదేవిధంగా నీటి సమస్య పరిష్కారం చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఎఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## ఆశా కిరణ్ చిల్డ్రన్ హెూం విద్యార్థినీలకు బుక్స్ పంపిణీ

### సేవ్ ద గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో చేయూత



హైదరాబాద్‌సేవ్ ద గర్ల్ చైల్డ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆశా కిరణ్ చిల్డ్రన్ హెూం విద్యార్థినీలకు వారి చదువుకు సంబంధించిన పుస్తకాలు, పెన్నులు ఇతర సామాగ్రి అందించారు. వీరికి చంచల్ గూడ జైలు ఎస్పీ శివ కుమార్ పర్యవేక్షణలో ఈ సంస్థ పనిచేస్తుంది. ఈ కార్యక్రమానికి సంస్థ సభ్యులు డా. స్రవంతి, డా. శ్రీవాణి, ప్రగతి పాల్గొని విద్యార్థులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ సంస్థ నుండి బాలికలు, మహిళల రక్షణ కోసమే కాకుండా, చదువుకోవాలనుకునే చిన్నారులకు చేయూత ఇస్తున్నాం అన్నారు. బాలికల భద్రత కోసం ప్రతి ఒక్కరూ పట్టుబడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోమటి రమేష్ బాబు, బత్తిని రాజేష్, నరేందర్ హెూం నిర్వాకులు పాల్గొన్నారు.

## శరత్ సిటీ క్యాపిటల్ మాల్ లో విన్‌ఫాస్ట్ ఈవి ఎస్.యు.వి మోడళ్ల ప్రదర్శన




**హైదరాబాద్, జూన్ 22 (ప్రజా జ్యోతి) :** నగరంలోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్ లో ఇటీవల తాము విడుదల చేసిన విద్యుత్ వాహనాలను ప్రదర్శించినట్లు విన్‌ఫాస్ట్ ఆసియా సీఈఓ శ్రీ ఫామ్ సాన్ చౌ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని 11 రాష్ట్రాల లోని ప్రధాన నగారాల్లోని ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో తమ ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్.యు.వి విఎఫ్-7, విఎఫ్ 6లను ప్రదర్శిస్తోన్నట్లు వెల్లడించారు. అందులో భాగంగా హైదరాబాద్ లో వీటిని ప్రదర్శిస్తున్నామని పేర్కొన్నారు. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో వీటిని విడుదల చేసిన తర్వాత బహిరంగంగా వీటిని ప్రదర్శించడం ఇదే తొలిసారి అని అన్నారు. భారత్ మొబిలిటీ ఎక్స్‌పో వద్ద సానుకూల స్పందన అందుకున్న తర్వాత, విఎఫ్-7, విఎఫ్-6 లను భారతీయ వినియోగదారులకు దగ్గరగా తీసుకురావాలనే లక్ష్యంలో భాగంగా వీటిని ఈ మాల్ లో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ఈవీ ప్రేమికులు తమ ఎలక్ట్రిక్ ఎస్.యు.వి లను ప్రత్యక్షంగా తిలకించేందుకు ఇది అవకాశాన్ని అందిస్తుందని తెలిపారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ దార్ల శ్రీనివాస్

# జన్మదిన వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 22 (ప్రజా జ్యోతి)**

సీనియర్ జర్నలిస్ట్, ప్రజా జ్యోతి రిపోర్టర్,ఎల్బీనగర్ నియోజకవర్ ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షులు దార్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు లోని శుభోదయం కాలనీ వారి నివాసంలో ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా సహచర రిపోర్టర్లు రాపోలు లింగస్వామి దూరు యాకయ్య వేముల రమేష్ లతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకు న్నారు,ఈ సందర్భంగా తోటి జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భ ంగా దార్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ సమాజంలో నెలకొన్న ఎన్నో సమస్యలపై వార్త కథనాలు రాసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం సంతృప్తిని ఇచ్చిందన్నారు.



## నీటి ఎద్దడిని తీర్చండి

### తంగడపల్లి గ్రామంలో 1 వ వార్డులో మంచినీటి బోరు మరమ్మతులు చేయించండి



**చేవెళ్ల జూన్ 22(ప్రజా జ్యోతి):** గ్రామంలో తమ వార్డులో మంచి నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ఒకటవ వార్డులో మంచినీటి బోరు ఆరు నెలలుగా పనిచేయడం లేదని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మిషన్ భగీరథ నీరు సరిగ్గా రాక మంచినీటి కొరకు వార్డులో నాన్న ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి మంచినీటి బోరుకు మరమ్మత్తులు చేయించాలని ఎన్నిసార్లు సమస్యను చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగునీటి సమస్యను తీర్చాలని కోరారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి నీటి సమస్యను తీర్చాలని వేడుకుంటున్నారు.

**మంచినీటి సమస్యను తీర్చాలి**

వార్డులో మంచినీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బోరు మరమ్మత్తులు చేయించి వార్డులో మంచినీటి సమస్య తీర్చాలని ఎర్ర రాజు అధికారులను కోరారు.



## ఆలయ భూముల కౌలు వేలం

### ఆలయ ఈవో నరేందర్



**చేవెళ్ల జూన్ 22(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పరిధిలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి ఆధీనంలో ఉన్న వ్యవసాయ భూములను కౌలు వేలం పాట నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో నరేందర్ ప్రకటనలో తెలిపారు. చేవెళ్ల గ్రామంలో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం యొక్క వ్యవసాయ భూములు చేవెళ్ల మండలం కుమ్మెర,ఖానాపూర్, కేసరం, మల్కాపుర్ ఫామెన,గుండాల గ్రామాలు, పూడూరు మండలంలోని పెద్ద ఉమ్మెంతల్ , చంగోములు, మొయినాబాద్ మండలంలోని పెద్దమంగళారం, శ్రీరాంనగర్,గ్రాములలో, షాబాద్ మండలంలో మల్లారెడ్డిగూడ, బొబ్బిలిగాం, తాళ్ళపల్లి,రేగడి దోసవాడ, చందనెల్లి, సోలిపేట్ గ్రామాలు ఫరూఖ్ నగర్ మండలంలోని దూసుకల్,ఫరూఖ్ నగర్ గ్రామాలు శంషాబాద్ మండలంలోని పాలమాకుల, రామాంజపూర్, మల్కారం,గ్రామాలు సంగారెడ్డి జిల్లాలో,సదాశివపేట మండలంలోని నిజంపూర్, పెద్దాపూర్, గ్రామంలో కొండాపూర్ మండలంలోని మారేపల్లి, గ్రామంలో పటాన్ చెరువు మండలంలో రుద్రారం,ఇస్నాపూర్ గ్రామాలలో గల వ్యవసాయ భూములు సాగు చేసుకొనుటకు కౌలు నిమిత్తము బహిరంగ వేలం తేదీ 24/06/2025 రోజు దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించబడును. ఆసక్తి గల రైతులు డిపాజిట్ రూపాయలు 2000/- చెల్లించి వేలంపాటలో పాల్గొనగలరని దేవస్థానం ఈవో టి నరేందర్ దేవుని వామన చార్యులు వ్యవస్థాపక ధర్మకర్త తెలిపారు.

# సిందూర్ మెరుపు దాడులతో పాకిస్తాన్‌ను తోకముడిచేలా చేసిన ఘనత మన సైనిక దళాలదే

**భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ పై చేసిన దాడులపై ప్రజలందరూ గర్వించారు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జూన్ 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని తిరిగి తన స్వగృహానికి చేరుకున్న సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైనికుడుగా క్రియాశీలక పాత్ర పోషినందుకు అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్, వారి కుటుంబ సభ్యులను అభినదించి, సన్మానించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాపోలు శ్రీనివాస్ భాగ్య దంపతుల ప్రధమ పుత్రుడు సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైన్యంలో పని చేస్తూ భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్ లో భాగంగా సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొని 140 కోట్ల భారతీయుల కోసం చేసిన పోరాటంలో తన ధైర్య సాహసాలను మరవలేమని అన్నారు. ఉగ్రవాదులను ప్రేరిపిస్తున్న పాకిస్తాన్ కు బుద్ది చెప్పేందుకు భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరుతో ఆ దేశం పై చేసిన దాడులపై దేశ ప్రజలందరూ గర్వించారు అని అన్నారు. భారత సైనికులు తమ ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని, సిందూర్ సైన్యానికి సెల్యూట్ అన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, రవి గౌడ్, మధుమోహన్, హేమంత్, మధుమోహన్, జిల్లా శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, సోను, సత్తి గౌడ్, ప్రశాంత్, శ్రీనివాస్, ఆర్ఎం సురేష్, మనోజ్, రవి ముదిరాజ్, అనిల్, సత్య పాల్, తుకారం, రవి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కాలనీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అదుపు తప్పి చెట్టును ఢీకొన్న బైక్.. ఒకరి మృతి

**వైజాగ్ కాలనీ వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం**



**యాచారం, జూన్ 22 (ప్రజాజ్యోతి):** యాచారం వద్ద గల హెచ్పి పెట్రోల్ బంకు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బైకు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలకు మేరకు శ్రీనాథ్ (18) అతని ఇద్దరి స్నేహితులతో కలిసి పల్సర్ బైకు (బిఆర్ నెం. టీజీ 07ఎస్3684) పై వైజాగ్ కాలనీ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. శ్రీకాంత్ (18), రామాయణం మణిదీప్ (18), శొంటి చరణ్ (18) వైజాగ్ వెళ్లి తిరిగి వస్తుండగా వింజమూరులోని అత్త ఇంటికి వెళ్ళి అక్కడే నిద్రించారు. ఈ నెల 22న ఉదయం వింజమూరు నుంచి జిల్లెల్ గూడాకు బయలుదేరుతున్నారు. అంతలోనే బైకు హెచ్పి పెట్రోల్ పంపు వద్దకు చేరుకోగానే ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఓ చెట్టును ఢీకొనడంతో ముగ్గురు కింద పడిపోయారు. వీరిలో బైకును నడుపుతున్న శ్రీనాథ్ తలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# టూర్స్ మరియు ట్రావెల్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పి. సురేష్ కుమార్



**మొయినాబాద్: జూన్ 22 (ప్రజా జ్యోతి )** ఆదివారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర టూర్స్ మరియు ట్రావెల్స్ బస్సు ఓనర్ అసోసియేషన్ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు కే. గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో లో నిర్వహించడం జరిగింది. జిల్లా కు సంబందించిన దాదాపు 50మంది ట్రావెల్స్ బస్సు ఓనర్స్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో నిర్వహించిన సభ్యత్వంలో కొత్తగా 20 వరకు నమోదు జరిగాయి. మొయినాబాద్ మున్సిపాలిటీ పెద్ద మంగళారం కు చెందిన పి సురేష్ కుమార్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనపైన నమ్మకంతో తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని, టూర్స్ మరియు ట్రావెల్స్ ఓనర్స్ కు ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే స్పందించి వారికి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గా ఎం. దిలీప్, సెక్రటరీ గా వరకుమార్ మరియు జాయింట్ సెక్రటరీ గా సత్తిరెడ్డి ఎన్నికయ్యారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



**ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన కొప్పు అశోక్**

**కుటుంబానికి స్నేహితుల రూ. లక్ష ఆర్థిక చేయూత**

**2001 - 2002 ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితుల సాయం**

**ఆపదలోను మూర్తీభవించిన స్నేహితుల స్నేహం**

**యాచారం, జూన్ 22 (ప్రజాజ్యోతి):** ఆపదలోను వారి స్నేహం వెల్లివిరిసింది. స్నేహమంటే బ్రతికుండగా చెట్టపట్టాలేసుకుని తిరగడం కాదని, స్నేహితుని మరణానంతరం స్నేహితుని కుటుంబానికి సైతం మేమున్నామంటూ స్నేహితులంతా తమ వంతు ఆర్థిక సాయంతో అండగా నిలిచి స్నేహానికి సరికొత్త నిర్వచనం ఇచ్చారు. అయ్యవారిగూడకు చెందిన కొప్పు అశోక్ అనారోగ్యంతో ఉంటూ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. అశోక్ మరణంతో 2001 - 2002 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన అశోక్ స్నేహితులంతా మృతుని కుటుంబానికి ఎలాగైనా అండగా నిలిచి ఆదుకోవాలని సంకల్పించుకున్నారు. తోటి మిత్రులంతా ఒకరి సహకారంతో ఒకరు వారంతా కలిసి పోగుచేసిన రూ. లక్ష ఆర్థిక సాయాన్ని మృతి చెందిన తమ స్నేహితుని కుటుంబానికి ఆదరణగా ఉండేలా కుటుంబీకులకు అందజేశారు. అనంతరం స్నేహితులు మాట్లాడారు. కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామన్నారు. అశోక్ పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారమైన అందించేందుకు తామెప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. తమ బ్యాచ్ స్నేహితుల్లో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన ఒకరి సహకారంతో ఒకరు తమ చేయి అందించడంలో ముందుంటామన్నారు. సాయం అందించి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులకు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబీకులు, స్నేహితులు పాల్గొన్నారు.

# ఫోటోషూట్ సరదాగా యువకుడి ప్రాణం తీసింది

**శంషాబాద్ కొత్వాల్ గూడలో విషాదం**

**ఫోటోషూట్ కొరకు కొత్వాల్ గూడ క్వారీ వద్దకు వచ్చిన 11 మంది యువకులు**

**క్వారీ గుంతలో పడి ఒక యువకుడు గల్లంతు, మృతి**





**రాజేంద్రనగర్, జూన్ 22 (ప్రజా జ్యోతి)** ఫోటో షూట్ కొరకు వచ్చిన యువకులలో ఒక యువకుడు క్వారీ గుద్దలో పడి గల్లంతయి మృతి చెందిన ఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్వాల్ గూడ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ బోరబండకు చెందిన ఆదివారం మీర్జా సోయబ్ బేగ్ (18) అనే యువకుడు స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడటానికి వెళు _న్నానని ఇంట్లో చెప్పి తన 11 మంది స్నేహితులతో కలిసి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడలో ఉన్న క్వారీ గుంతల వద్దకు వచ్చి ఫోటోషూట్స్ చేసుకుంటుండగా మీర్జా సోయబ్ బేగ్ అనే యువకుడు కాలుజారి క్వారీ గుంతలో పడి గల్లంతయ్యాడు, అక్కడే ఉన్న మిగతా యువకులు మృతుడి తల్లిదండ్రులకు ఫోన్ చేసి క్వారీ గుంతలో పడ్డాడని తెలుపడంతో వెంటనే ఘటన స్థలం చేరుకున్న మృతుడి బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అగ్నిమాపక సిబ్బందికి, ఎన్టీఆర్ఎఫ్, గజ ఈతగాళ్లకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని క్వారీ గుంతలో గల్లాంతైన మీర్జా సోయబ్ బేగ్ మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసులు.

## మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెద్దవూర బ్రహ్మయ్య



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 22 (ప్రజా జ్యోతి)** మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెద్దవూర బ్రహ్మయ్యకు మాస్ అధ్యక్షులు శ్రీ కటకం నర్సింగ్ రావు చేతుల మీదుగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది.నాగోల్ అరుణోదయ కాలనీ మన ఆలోచన సాధన సమితి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి ప్రచార కార్యదర్శి బాధ్యతలు స్వీకరించినతర్వాత బ్రహ్మయ్య మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి గ్రామాలలో ఉన్నటువంటి బీసీలను చైతన్య పరచడానికి ఆవిర్భవించిందితెలిపారు.నాపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన మాస్ అధ్యక్షులు శ్రీ కటకం నర్సింగరావు గారికి మరియు నరసింహ గౌడ్ కుతజ్ఞతలు తెలిపారు.


## మంచినీరు కలుషితమవుతున్న పట్టించుకోరా

**ఎక్కడ చూసిన లీకేజీలే**

**జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తాం**

**జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అమ్రేష్ ముదిరాజ్**





**తాండూర్ జూన్ 22 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం అంతారం గ్రామ పంచాయతీ పరిధిలో గల అనుబంధ గ్రామమైన దస్తగిరి పేట గ్రామంలో మంచినీటి సరఫరాకు ఇబ్బందులు అవుతున్న ఎక్కడ చూసినా లీకేజీలు ఏర్పడిన కూడా గ్రామపంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అమ్రేష్ ముదిరాజ్ గుర్తు చేశారు. ఎన్నో రోజులుగా మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచి నీళ్లలో మురికి నీళ్లు వస్తున్నాయని గ్రామస్తులు పలుమార్లు విన్నపం చేసిన పట్టించుకోలేదన్నారు. అలాగే మంచినీటి బోర్ నుంచి కూడా మురికి నీరు వస్తుందన్నారు. చాలా రోజులుగా వీధి దీపాలు అమర్చకపోవడం రోజు అంధకార పరిస్థితిలే ఉన్నాయన్నారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. రానున్న వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడితే అధికారులే బాధ్యత వహించాలన్నారు.



# మాకు న్యాయం చేయండి..!

**పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాం..!**

**టెక్స్ టైల్ పార్క్ ముందు ధర్నా..!**




**నందిగామ, జూన్ 22(ప్రజాజ్యోతి):** మా భూములు మాకు రావాలని లేని పక్షంలో ఎంతవరకైనా సరే వెనుకంజ వేసేది లేదంటూ టెక్స్ టైల్స్ పార్క్ ముందు పార్క్ సభ్యులు ఆదివారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా టెక్స్ టైల్స్ పార్క్ సభ్యులు గజం శ్రీరాములు మాట్లాడుతూ నందిగామ మండలం చేగురు గ్రామ శివారులో తాము కొన్న భూములను తమకు అప్పగిస్తే పరిశ్రమలు ఏర్పాటు చేసి వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. కాగా ఒక పథకం ప్రకారం పార్కు సభ్యులను మోసం చేసేందుకు టెక్స్ టైల్స్ పార్కు చైర్మన్ ఉప్పల నరసయ్య, డైరెక్టర్ ఘన్ శ్యామ్ సరోడే, కొందరు డైరెక్టర్లు భారీ ఎత్తున కుట్రపన్నారని ఆయన ఆరోపించారు. నందిగామ మండలంలోని చేగూరు గ్రామ శివారులో 2003 లో 142 ఎకరాల భూమిని పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన తాము కొనుగోలు చేశామని ఆయన తెలిపారు. మొత్తం 108 మందికిపైగా ఉన్న సభ్యులకు వెయ్యి ,2 వేలు, 4 వేలు గజాల చొప్పున స్థలాన్ని కేటాయించారనీ అన్నారు.పార్కు భూములపై అక్రమంగా రాయితీలు, దండుకోవడంతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భూములను నిషేధిత భూములుగా పరిగణించబడిందని ఆయన అన్నారు. కాగా టెక్స్ టైల్స్ కొరకు చైర్మన్ ఉప్పల నరసయ్య, డైరెక్టర్ ఘన్ శ్యామ్ సరోడే తమకు తెలియకుండా దొంగ చాటుగా 142 ఎకరాల భూమిని 2016లో వైయస్ డబ్ల్యూ సంస్థకు రూ, 37 కోట్ల 11 లక్షలకు విక్రయించారని వారు ఆరోపించారు. అనంతరం వైఎస్ డబ్ల్యూ విషయం తెలుసుకొని కోర్టును ఆశ్రయించిందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమీప బంధువు మెచినేని రాజశేఖర్ రావు ను రంగంలోకి దింపి రూ, 23 కోట్లకు విక్రయించేందుకు ఉప్పల నరసయ్య, ఘన్ శ్యామ్ సరోడే ఒప్పందాలు కుదుర్చుకున్నారని వారు ఆరోపించారు. రాజగోపాల్ రెడ్డి పేరుపై టెక్స్ టైల్స్ పార్కు పేర్లను బదిలీ చేశారని ఆయన బహటంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని టెక్స్ టైల్స్ పార్కులో తమకు కేటాయించిన ఆయన సభ్యులకు స్థలాలను కేటాయించి టెక్స్ టైల్స్ రంగాన్ని ముందుకు సాగేలా చేయూతనందించాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏం, సురేందర్, చిన్నూరీ రాము, వేముల రమేష్,గడ్డం బలరామ్ తదితరులు పాల్గొన్నారు.



**ఎంతవరకైనా సరే వెనకంజ వేసేది లేదు.**

ధర్నాకు దిగిన సభ్యులు ఎంతవరకైనా సరే వెనకంజ వేసే ప్రసక్తే లేదని వారు భీష్మించుకొని కూర్చున్నారు.

తమకు కేటాయించిన స్థలాలు వచ్చేంతవరకు ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## బ్రాహ్మణుల ఐక్యవేదిక ప్రభుత్వ పథకాలు అవగాహన సదస్సు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు అవగాహన సదస్సు శ్రీ త్యాగరాజ గాన సభ లో ఘనంగా నిర్వహించినారు ముఖ్య అతిథులుగా బ్రహ్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ విచ్చేసినారు ఈ సందర్భంగా వారికి బ్రాహ్మణులు అందరూ ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలైనటువంటి బ్రాహ్మణులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలని ప్రతి ఒక్క దానిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు బ్రాహ్మణులు అంటే విజ్ఞానాన్ని అందించే వారిని లోక కళ్యాణం కోసం అందరూ సురక్షంగా సుభిక్షంగా ఉండాలని దీవించేవారని ఈ సందర్భంగా అన్నారు బ్రాహ్మణుల ఆర్థిక పరిస్థితులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు అండదండలు ఉండాలని ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం బ్రాహ్మణులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్ని సంక్షేమ పథకాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ ధవళ మధుసూదన్ రావు

మా శర్మ డాక్టర్ వైజయంతి మూలకుంట్ల రాజేశ్వర శర్మ బి ఎస్ జనార్ధన్ మూర్తి సురభి శర్మ బి ఎన్ చారి అనిల్ కుమార్ సుధాకర్ ఎస్ వి సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

# విగ్రహం ధ్వంసం చేసిన దుండగులు





**కుల్కచర్ల మండలం ప్రజా జ్యోతి జూన్ 22:** మండలంలోని పుట్టపాడ్ గ్రమామంలో నిన్న రాత్రి 21-06-2025 రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ద్వాసం చెయ్యడం జరిగింది. ఇట్టి విషయాన్ని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం,ఇట్టి విషయంలో నింద్దుతులను వెంటనే అరెస్టు చేసి చట్టం ప్రకారం శిక్షిచలని ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని,లేని పక్షంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ,కలసి వచ్చే సంఘాలతో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎతున్న పోరాటం చేస్తామని , ఈ దేశంలో ప్రతి ఒక్కరికి హక్కుల ను , ఈ దేశంలో ప్రతి సమస్యకూ పరిష్కారం చూపి, ఈ రోజు రాజ్యాంగం ప్రకారం పరిపాలన చేసుకునే విధంగా మనకు రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అతడిని కేవలం ఒక్క దళితుడని కొందరు మనువదులు అంబేద్కర్ పైన కుట్రలో బాగంగానే ఈ రోజు చాలా చోట్లలో అంబేద్కర్ పైన,అంబేద్కర్ భావజాలం పైన దాడులు చేస్తున్నారు.ఇకనైనా ఈ విషయంలో కుట్రలను అంబేద్కర్ వదులు కానీ పెట్టీ పనిచేయాలని, ఈ దుర్మార్గానికి పలుపడిన వారిని చట్టం ప్రకారం వెంటనే అరెస్టు చేసి వారి పైన ఎస్సీ, ఎస్టీ చెట్టం ప్రకారం శిక్షించాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా అధ్యకులు ముత్యప్ప, ప్రధాన కార్యదర్శి మంచన పల్లి శ్రీనివాస్, నీయోజక వర్గ అధ్యక్షులు నర్సింలు, ప్రదన కార్యదర్శి నర్సింలు,నాయకులు,వెంకటయ్య, హన్మయా,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేసిన కాపు సంఘం



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్, జూన్ 22 (ప్రజా జ్యోతి):** కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఆదివారం సికింద్రాబాదులోని కాపు సంఘ భవనంలో నిర్వహించిన  కార్యక్రమంలో 126 మంది విద్యార్థులకు ఎనిమిదన్నర లక్షలు రూపాయలను ఉపకారవేతనాలుగా అందచేశారు. అందులో ఎంబీబీఎస్ విద్యార్థులకు 15 వేలు, బీటెక్ 10 వేలు, ఇతర డిగ్రీ పూర్తి చేసిన వారికి 8వేలు, ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు 5వేలు, స్కూల్ విద్యార్థులకు 3వేల చొప్పున ఉపకారవేతనాలుగా అందచేశారు. సంఘ ట్రస్టీ ప్రొఫెసర్ వెంకటరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు హరిదాస్ మాట్లాడుతూ.... వచ్చే ఏడాది ఈ ఉపకార వేతనాలను 20 నుండి 25 లక్షలకు పెంచాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో  , ముఖ్య అతిథిగా సూదం పాండు, ప్రధాన కార్యదర్శి గున్నాల శ్రీనివాస్ రావు, కోశాధికారి అన్నం మనోజ్, ఇతర ట్రస్టీలు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**బషీరాబాద్ జూన్ 22 ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్లో ఆదివారం రోజు 2003 -04 పదవ తరగతి చదివిన సుమారు 45 మంది పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 21 సంవత్సరం  తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలని ఆలోచనతో గత వారం రోజుల్లో నుంచి పూర్వ విద్యార్థుల ప్రణాళిక రూపొందించుకొని ఈరోజు  పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు, హనుమంతరావు రాములు సార్, హనుమంతు పిటి, ఆనందు, నాగరాజ్, అశోక్, సతీష్, చంద్రప్ప, పవన్, జగదేవి మేడం, మాధురి మేడం, వెంకటస్వామి, నాగరాజ్, అంబ ప్రసాద్ యాంకర్, చదువులు బోధించిన గురువులకు, మెమోంట్, శాలువాతో, ఘనంగా సత్కరించి, బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలల్లో తీపి గుర్తులను నెమరు వేసుకొని  అప్పటి బాల్య స్నేహితులను తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన పలవరు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై  కలుసుకోవడం ఎంతగానో ఆనందాన్ని ఇచ్చిందని తమ ఉపన్యాసంలో పేర్కొన్నారు. మా పదవ తరగతి బ్యాచ్ లో ఏ ఒక్కరికి ఏ సమస్య వచ్చినా మేమందరం తోడుగా ఉంటామని అన్నారు, ఈ సందర్భంలో  పాఠశాల మౌలిక సదుపాయాలకు తమ వంతు కృషి చేస్తామని ఆర్థిక సాయం అందజేస్తామని పూర్వ విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు, ప్రజెంట్ ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు

### రచ్చ కట్ట సమావేశంలో బిజెపి నాయకులు





**తాండూర్ జూన్ 22 ప్రజా జ్యోతి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని బిజెపి సీనియర్ నాయకులు గుర్తు చేశారు. ఆదివారం రోజు పాత తాండూర్ తెలుగు గడ్డ ప్రాంతంలో స్థానిక ప్రజల సమక్షంలో  బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి బంటారం భద్రిశ్వర్ మాట్లాడుతూ  గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం  పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని రచ్చ కట్ట సమావేశంలో  స్థానిక ప్రజలకు వివరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమం కోసమే పథకాలను ప్రవేశపెడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు మంతటి రాజు,  169.170.171.172 భూతు స్థాయి కమిటీ అధ్యక్షులు వన్నాడి శ్రీకాంత్,కటిక ఉద్యయకిరణ్, ఎరం అనిల్, అల్లాపురం రాజు, యువ నాయకులు గడుగు రవి, గొల్ల శ్రావణ్,జంగం నర్సింహ, నరేష్, పల్లె నరేందర్, పలువురు బిజెపి కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అనివార్యం



**యాలాల్ జూన్ 22ప్రజా జ్యోతి:** ఉద్యోగ విరమణ అనివార్యమని, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని హాజీపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని ఎస్ వి ఎస్ గార్డెన్లో  అగ్గనూరు ఎంపీపీఎస్ ఎల్ ఎఫ్ ఎల్, హెచ్ ఎం మొగులయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమంలో వారు పాలుపంచుకొని హెచ్ఎం మొగులయ్యని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... గత 35 సంవత్సరాలుగా వివిధ శాఖలలో విధులు నిర్వహించిన ఉద్యోగులకు ఎన్ని రోజులు పనిచేసిన ఉద్యోగ విరమణ తప్పదని తెలిపారు. ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని, శేష జీవితం ఆరోగ్యం పై శ్రద్ధ చూపుతూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.